మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను
మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 188/ 28 గురువారం, డిసెంబర్ 2023 పేజీలు: 4/వెల రూ5/-

## గ్రూప్-2 పరీక్ష మరోసారి వాయిదా పడింది.

షెడ్యూల్ ప్రకారం జనవరి 6, 7వ తేదీల్లో పరీక్ష జరగాల్సి ఉండగా.. టీఎస్పీఎస్సీ చైర్మన్‌తో పాటు మరో ముగ్గురు సభ్యులు రాజీనామా చేయడంతో పరీక్ష నిర్వహణ కష్టంగా మారింది. ఈ క్రమంలో గ్రూప్-2 పరీక్షను వాయిదా వేస్తూ టీఎస్పీఎస్సీ నిర్ణయం తీసుకుంది. కొత్త తేదీలను తొందరలోనే చెబుతామని ప్రకటించింది. ఈ మేరకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలో గ్రూప్ -2 క్యాటగిరీ కింద 18 విభాగాల్లో 783 ఉద్యోగాల భర్తీకి నిరుడు డిసెంబర్ 29న టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్రస్థాయిలో గ్రూప్-1 తర్వాత అత్యంత కీలకమైనది గ్రూప్ -2 ఉద్యోగమే కావడంతో 5,51,943 మంది దరఖాస్తు చేశారు. సగటున ఒకో ఉద్యోగానికి 705 మంది పోటీపడుతున్నారు. తొలుత ఆగస్టు 29, 30వ తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించేందుకు కమిషన్ షెడ్యూల్ ప్రకటించింది. అభ్యర్థుల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు నవంబరు 2, 3వ తేదీలకు పరీక్షను రీషెడ్యూల్ చేశారు. నవంబర్ 1 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభంకావడంతో పరీక్షల నిర్వహణ, శాంతిభద్రతలు, వసతులు, సిబ్బంది అన్నీ ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నదని కలెక్టర్లు టీఎస్పీఎస్సీ దృష్టికి తెచ్చారు. అన్నీ ఆలోచించిన టీఎస్పీఎస్సీ%శా% తప్పని పరిస్థితుల్లో రెండోసారి గ్రూప్-2 పరీక్షను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. గ్రూప్-2 పరీక్షలను మళ్లీ 2024 జనవరి 6, 7 తేదీలకు రీషెడ్యూల్ చేసింది. ఇప్పటికే రెండుసార్లు పరీక్షలు రీషెడ్యూల్ కాగా.. తాజాగా మూడోసారి కూడా వాయిదా పడింది.

# నియామకాలు చేపడతాం



- గడీల పాలనను ప్రజల చెంతకు తెచ్చాం
- కొత్త రేషన్ కార్డులు లేని వారూ దరఖాస్తు చేసుకోవచ్చు
- అవసరమైన వారికి కార్డులూ ఇస్తాం
- మేడిగడ్డపై విచారణ సాగుతోంది
- అసెంబ్లీలో బావాబామ్మర్దులు తంటాలు పడ్డారు
- ఇలాంటివే కెసిఆర్ పెట్టిన ఆస్తులు
- ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ నియామకాలు చేపడతాం
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

లక్షకోట్లలో కెసిఆర్ నుంచి లక్ష రాబట్టాం

అప్పుల కుప్పను చేసి...ఖాళీ బిందెలు ఇచ్చారు

3 లో


## 24 గంటల్లో 529 కొత్త కేసులు.. మూడు మరణాలు



భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. తాజాగా 500కు పైనే కొత్త కేసులు బయటపడ్డాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 24 గంటల వ్యవధిలో 529 కొవిడ్ కేసులు వెలుగు చూశాయి. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,093గా ఉంది.ఇక నిన్న ఒక్కరోజే మూడు మరణాలు నమోదయ్యాయి. మహమ్మారి కారణంగా కర్ణాటకలో ఇద్దరు, గుజరాత్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. తాజా మరణాలతో కలిపి ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 5,33,340కి ఎగబాకింది. ఇప్పటి వరకూ కొవిడ్ నుంచి 4.4 కోట్ల మంది (4,44,72,756) కోలుకున్నారు.

మరోవైపు దేశంలో కరోనా సబ్ వేరియంట్ జేఎన్.1 (%జీచీ%.1) చాపకింద నీరులా పాకుతోంది. 24 గంటల్లో 40 జేఎన్.1 వేరియంట్ కేసులు బయటపడ్డాయి. దీంతో డిసెంబర్ 26వ తేదీ వరకుఈ కొత్త వేరియంట్ కేసులు దేశవ్యాప్తంగా మొత్తం 109కి పెరిగినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అందులో అత్యధికంగా గుజరాత్‌లో 36 కేసులు బయటపడ్డాయి. కర్ణాటకలో 34, గోవాలో 14, మహారాష్ట్రలో 9, కేరళలో 6, రాజస్థాన్‌లో 4, తమిళనాడులో 4, తెలంగాణలో 2 జేఎన్.1 కేసులు బయటపడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## రాహుల్ రెండో విడత యాత్ర



- పార్లమెంట్
- ఎన్నికల వేళ
- భారత్ న్యాయ యాత్రగా నామకరణం
- జనవరి 14 నుంచి మార్చి 20 వరకు కొనసాగింపు
- 14 రాష్ట్రాల్లో 6200 కిలోమీటర్ల యాత్ర
- మణిపూర్‌లో ప్రారంభం..
- ముంబైలో

మిగతా 3లో

## కేంద్ర పథకాలకు స్టిక్కర్లు

### జగన్ ప్రభుత్వంపై పురందేశ్వరి విమర్శలు



రాజమండ్రి,డిసెంబర్27(మరో ఉదయం):

కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు అంటించుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. రాజమండ్రిలో మెడికల్ కాలేజీ, ఈఎస్ఐ హాస్పిటల్, మోరంపూడి ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. కేంద్రం జలజీవన్ మిషన్ కింద 6000 కుళాయి కనెక్షన్లు ఇచ్చిందన్నారు. టూరిజం అభివృద్ధి కోసం రాజమండ్రి నుంచి లంబసింగి హైవే వేస్తున్నామన్నారు. కేంద్రం ఇచ్చిన డబ్బులను జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి పంచుతున్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నమైన స్థితిలో ఉందన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవులను ధ్వంసం చేస్తున్నారని పురందేశ్వరి తెలిపారు. ప్రభుత్వం విధ్వంసంతో ప్రారంభమై అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పేర్లు మార్చవద్దని కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్ర నాయకత్వం ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తానని ఆమె పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ఏపీ అవినీతిమయంగా మారిందని పురందేశ్వరి పేర్కొన్నారు. ఇకపోతే తమకు ఎపిలో పరిస్థితి అనుకూలంగా ఉందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు ఎక్కడ పోటీ చేయాలన్నది ఆధారపడి ఉంటుందని అన్నారు. ఎపిలో బిజెపి గెలుపు అవకాశాలు మెఉగయ్యాయని అన్నారు.



## వంశీ లాంటి నేతలు రాష్ట్రానికి అవసరమన్న పవన్

అమరావతి,డిసెంబర్27(మరో ఉదయం):

8 లో

## కాంగ్రెస్ హామీలపై అనుమానాలు



### రైతుబంధు ఇంకా జమకాలేదు
### నిరుద్యోగ భృతిపై స్పష్టత లేదు

హైదరాబాద్,డిసెంబర్27(మరో ఉదయం):

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ÷లుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకాలు చేశారు. అయితే మిగిలిన నాలుగు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని తెలంగాణ మంత్రులు చెబుతున్నారు. దీనికి సంబంధించి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రజా పాలన పేరుతో లబ్దదారుల నుంచి దరఖాస్తులు తీసుకునేందుకు కార్యచరణను రూపొందించారు. ఈకార్యక్రమం డిశంబర్

మిగతా 2 లో

## నేడు ఢిల్లీకి షర్మిల రాక

### కాంగ్రెస్‌లో చేరిక ఖాయమంటున్న నేతలు

న్యూఢిల్లీ,డిసెంబర్27(మరో ఉదయం):



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరిక ఖాయమని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో ఆమె గురువారం ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. ఏఐసీసీ నుంచి పిలుపు కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో షర్మిల భర్త అనిల్ కుమార్ మకాం వేశారు. అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీ పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉందని, ముందు ఏఐసీసీలో సర్దుబాటు చేయాలని షర్మిల విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా.. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే అంశంపై కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకుంటారని ఏపీ కాంగ్రెస్ ఇన్ ఛార్జి మాణిక్యం ఠాకూర్ అన్నారు. 'వైఎస్ఆర్ బిడ్డగా షర్మిల అంటే మాకు గౌరవం ఉంది. షర్మిలకు ఎటువంటి బాధ్యతలు ఇచ్చేదీ అధ్యక్షుడు ఖర్గేనే నిర్ణయం తీసుకుంటారని మాణిక్యం ఠాకూర్ తెలిపారు. మోవైపు కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రాకను ఏపీ కాంగ్రెస్ నేతలు స్వాగతిస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం ఎవరు వచ్చినా స్వాగతిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

## అన్నిరంగాల్లో రాణిస్తున్న మహిళలు

### క్రీడల్లో దూసుకుపోతున్న అడపులులువిమెన్స్ టోర్నీ ప్రారంభించిన మంత్రి రోజా

తిరుపతి,డిసెంబర్27(మరో ఉదయం):



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఆడ పులులు క్రీడల్లో దూసుకుపోతున్నారని మంత్రి ఆర్కే రోజా అన్నారు. ఆమె బుధవారం శ్రీపద్మావతి మహిళ యూనివర్సిటీలో ఇంటర్ స్టేట్ యూనివర్సిటి ఉమెన్స్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఏపీలో 'ఆడుదాం ఆంధ్రా' నిన్నటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామని తెలిపారు. శ్రీపద్మావతి మహిళ యూనివర్సిటీకు వస్తే తన పుట్టింటికి వచ్చినట్లు అనిపిస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడుకు 175 సీట్లకు అభ్యర్థులు దొరకని పరిస్థితి ఉందని విమర్శి ంచారు. రాష్ట్రం పరిస్థితి దేవుడు ఎరుగు.. కుప్పం నియోజకవర్గం అయినా కాపాడు కోవాలని బాబు పర్యటనకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. 14 ఏళ్లు సీఎంగా, 40 ఏళ్లుగా కుప్పం ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. కుప్పం మున్సిపాలిటీ, కుప్పం రెవెన్యూ డివిజన్‌లో వేల పెన్షన్లు, ఇళ్లు, సంక్షేమ పథకాలను ఇచ్చింది సీఎం జగన్ అని తెలిపారు. 2024లో చంద్రబాబును కుప్పంలో ప్రజలు ఫుట్‌బాల్ ఆడుతారని మంత్రి రోజా అన్నారు. ఏపీని అభివృద్ధి చేసి సీఎం జగన్ మోహన్రెడ్డి చూపిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నుంచి బయటకు వెళ్తే సూసైడ్ చేసుకున్నట్లేనని ఆమె తెలిపారు. పదవులే పరమావధిగా ఉన్నవాళ్లకు పార్టీలు మారితే భవిష్యత్ ఉండదని మంత్రి రోజా అన్నారు.

## అంగన్‌వాడీలపై ఇంత దారుణమా

గుంటూరు,డిసెంబర్27(మరో ఉదయం):



ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ యువనేత నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలపై సైకో సర్కారు అత్యంత అమానవీయంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నెల్లూరు జిల్లా సంగం మండలం తరుణవాయిలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆత్మకూరులో ఆందోళన కార్యక్రమానికి వెళ్తున్న వనమ్మ దారిలోనే అశువులు బాయడం తనను తీవ్రంగా కలచివేసిందని లోకేష్ అన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో వ్యవహరించడం వల్లే అంగన్వాడీ వర్కర్ వనమ్మ బలైంది. ప్రభుత్వ అలసత్వం, జగన్ నియంత పాలన అంగన్ వాడీలకు శాపంగా మారింది. ఇప్పటికైనా దున్నపోతు ప్రభుత్వం మొద్దునిద్ర వీడి మానవతా దృక్పథంతో అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లోకేష్ డిమాండ్ చేశారు.

WED - M U_SAT - M U.qxd 27-12-2023 11:52 PM Page 2



మరో ఉదయం TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## సమస్యలను పట్టించుకోని పాలకులు !

అచ్చే దిన్' అంటూ అశ చూపి, రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి మరోమారు అధికాంలోకి రావడమెలా అన్న వ్యూహంలో ఉంది. దక్షిణాదిలో కూడా పట్టు సాధించే క్రమంలో పావులు కదుపుతోంది.

దేశ నిరుద్యోగ యువత ఆశలపై బిజెపి నీళ్లు చల్లింది. వారిని దగా చేసింది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన మీ హామీని గంగలో కలిపారు. ఇప్పటిదాకా ఎన్ని కోట్ల కొలువులు ఇచ్చారో చెప్పే ధైర్యం మోడీ నేతృత్వంలోని సర్కార్‌కు లేకుండాపోయింది. ఉద్యోగావకాశాలు కల్పించకుండా పోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయి. రాష్ట్రాలు,కేంద్రం ఇప్పటి వరకు ఎన్ని కొలువులు ఇచ్చిందో లెక్క చెప్పడం లేదు. దేశంలోని నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం ఏంచేసిందో చెప్పాలని ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ తమ రాష్ట్రంలో ఏ మేరకు నిరుద్యోగులను ఆదుకు న్నారో చెప్పలేక పోతున్నారు. కొత్త ఉద్యోగాలు దేవుడెరుగు...ఉన్న ఉద్యోగాలనే మోడీ ప్రభుత్వం తొలగి స్తోందన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఉపాధి అవకాశాల్లో బిజెపి వైఫల్యాలను తీవ్రస్థాయిలో నిరుద్యోగులు నిరసిస్తూనే ఉన్నారు. అదే సమయంలో ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిర్లక్ష్యం చేస్తున్నాయి. ప్రజలను తప్పుదారి పట్టించడానికి ఎప్పటికప్పుడు మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా ఇప్పుడు చర్చ అంతా అవసరం లేని రాజకీయ సమస్యలపైనే సాగుతోంది. కోర్టుల్లోకూడా అనేకానేక కేసులు పెండింగ్‌లో ఉన్నా తక్షణ సమస్యగా బెంచ్ ముందుకు ఇలాంటివి వచ్చి చేరుతున్నాయి. ఇది వ్యవస్థాగత లోపమా లేక పాలకుల కుట్రనో ఆర్థం కావడం లేదు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోంది. మరోమారు కరోనా మహమ్మారి హెచ్చరికలతో ఇక మరింత ఉపద్రవం ఏర్పడనుందన్న భయాలు మొదలయ్యాయి. నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే దాడిచేస్తున్నాయి. ఉత్పత్తిరంగాలకు చేయూత లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్న తీరులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నుంచి కొత్తగా పన్నులు ఎలా రాబట్టవచ్చే అన్న ఆలోచనలో ఉన్నాయి. పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. పండించిన ధాన్యం కొంటారన్న భరోసా లేదు. కేంద్రరంగ సంస్థలను ఇష్టం వచ్చినట్లు గా అమ్మేసే కార్యక్రమం జోరుగా సాగుతోంది. మూతపడ్డ పరిశ్రమల సంగతి సరేసరి. మోడీ ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతున్న తీరు తిరోగమన చర్యగానే చూడాలి. అంతేగాకుండా అసమర్థ విధానంగా కూడా చూడాలి. విశాఖ ఉక్కు లాంటి సంస్థలను తెగనమ్మడం పాడియావు పొదుగును కోయడం తప్ప మరోటి కాదు. కొత్త ఉద్యోగాల నియామకాల మాట దేవుడెరుగు కానీ ఉన్న ఉద్యోగులకు విఆర్‌ఎస్ ఇచ్చి ఇంటికి పంపేస్తున్నారు. ఉద్యోగాలను ఊడగొట్టిన పాపంలో పాలకుల ఆలోచన అంతా ఒకే విధంగా ఉంటోంది. కేవలం కార్పోరేట్ కంపెనీలను ప్రోత్సహిస్తున్న తీరు కారణంగా చిన్న కంపెనీలు అనేకం మూత పడ్డాయి. వారికి సరైన ప్రోత్సాహం దక్కడం లేదు. బ్యాంకుల కొర్రీల కారణంగా స్వయం ఉపాధి చేపట్టాల నుకున్న వారు సైతం వెనక్కి తగ్గుతున్నారు. దీనికి తోడు జిఎస్టీ దాడి విపరీతంగా ఉంటోంది. ప్రభుత్వం అంటే పన్నుల వసూళు తప్ప మరోటి కాదన్న రీతిలో పాలనా వ్యవహారాలు సాగుతున్నాయి. పన్నులతో అభివృద్ధి కార్యక్రమాలు పక్కకు పోయాయి. ప్రజలను ఓటుబ్యాంక్‌గా చేసుకుని కార్యక్రమాలు రూపొంది స్తున్నారు. రాజకీయ కోణాల్లో అనేక కేసులను తెరపైకి తేవడం...ఎన్నికల ముందు జిమ్మిక్కులు చేయడం అలవాటు చేసుకున్నారు. చంద్రబాబుపై కేసులు కూడా ఇలాంటివే. రాజకీయ కక్ష తీర్చుకునే ప్రయత్నం జరిగిందే తప్ప ఇలాంటి కేసులతో కోర్టుల్లో అత్యవసర విచారణల పేరుతో ప్రధాన సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు ఎప్పటినుంచో జరుగుతూనే ఉన్నాయి. రాజకీయపరమైన కేసులే ఇప్పుడు ప్రధాన

సమస్యలుగా చిత్రీకరిస్తున్నారు. ఇలాంటి సమస్యలను ఎవరికి వారు ప్రతిష్టగా తీసుకుని ముందుకు సాగుతు న్నారు. దీంతో అసలు సమస్యలు పక్కకు పోతున్నాయి. ప్రభుత్వాలను గుప్పిట్లో పెట్టుకున్న నేతలు ప్రజల సమస్యను పక్కదారి పట్టించేందుకు ఇలాంటి సమస్యల పై ప్రధానంగా దృష్టి సారిస్తాయని ఎన్నో సందర్భా ల్లో రుజువు చేశారు. దీంతో ప్రజలను కూడా మానసికం గా ఇటువైపు దృష్టి సారించేలా చేస్తున్నారు.ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఇష్టం వచ్చినట్లుగా అమ్మకానికి పెట్టి, అది దేశహితం కోసమే అన్న రీతిలో ప్రచారం చేపట్టారు. ఈ క్రమంలో దేశాన్ని మార్గనిర్దేశం చేయాల్సిన పాలకులు ఎన్నికలు, ఎన్నికలకు మధ్య ఆకర్శణీ యమైన పథకాలతో ముందుకు సాగుతున్నారు. ఒక ఎన్నిక నుంచి మరోఎన్నిక అన్నతీరులో పాలన సాగుతోంది. కేంద్రం దారిలోనే అన్ని రాష్ట్రాల్లో పాలన ఉంది. ఇన్నాళ్లు ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన అనేక కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి మరి కొందరికి ఉపాధి కల్పించాల్సిన కేంద్రం ప్రైవేటు పరం చేస్తూ ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఉద్యోగావ కాశాలను దెబ్బతీస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పు డల్లా సమస్యలను పక్కదారి పట్టించి ప్రజల దృష్టిని మరలుస్తున్నారు. అలాగే ఇప్పుడు కరోనా కొత్త వేవ్ కారణంగా కూడా ప్రజల మనసంతా ప్రాణాలు కాపాడుకోవడమెలా అన్న దానిపై ఉంటోంది. ఇది కూడా ప్రభుత్వాలకు కలసివచ్చే అంశంగా చూడాలి. ఇకపోతే ప్రభుత్వాలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడా నికి, అన్నిరంగాల్లో ప్రగతిపథంలో దూసుకెళు న్నట్లుగా అబద్దాల ప్రచారంలో ముందుంటున్నాయి. దీనికి చిత్తశుద్దితో పనిచేయాలన్న సంకల్పం లేకపోవడమే కారణంగా చూడాలి. ధాన్యం ఉత్పత్తిలో స్వాలంబన సాధించినా దేశంలో పేదరికాన్ని, నిరుద్యోగాన్ని తొలగించడంలో విఫలం అవుతున్నారు. ఎందుకంటే దేశంలె నేటికీ అనేక మంది పేదలు ఇంకా ఆకలితో అలమటిస్తూనే ఉన్నారు. చరిత్రలోనే రికార్డు స్థాయికి ధాన్యం ఉత్పత్తిని అన్నదాతలు ఉత్పత్తి చేస్తున్నా.. వారికి మద్దతు ధరలు కూడా దక్కకుండా చేస్తున్నార న్నారని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీవినీ ఎరుగని ఆర్థిక సంక్షోభంతోపాటు, ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పుకోలేక సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నారు.ప్రజాస్వామ్యం లో ప్రజలు అప్రమత్తంగా లేనంత కాలం ఇలాంటి రాజకీయాలే నడుస్తాయి. ఎవరు అధికారంలోకి వచ్చినా తమకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారని గమనించాలి. అందుకే ఎన్నికల ముందు మంచీచెడు విశ్లేషించాలి. తమ ఓటును ఎవరికి వేస్తే క్షేమమో ఇప్పటి నుంచే లెక్కలు వేసుకోవాలి.

### అసాంఘిక కార్యక్రమాలు హద్దు మీరుతున్న వేళ కొత్త సంవత్సర వేడుకలపై

# ఉక్కు పాదం మోపాల్సిందే.

**-హైదరాబాదు నగరానికి పరిమితం కాకుండా నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి**

**-హింస ప్రవృత్తిని,అశ్లీల సంస్కృతిని, యువతను నిర్వీర్యం చేసే ఈ వేడుకలతో ఉద్ధరించేదేమున్నది?**

నూతన సంవత్సర వేడుకలు జరగనున్న 31 డిసెంబర్ నాటికి పది రోజుల ముందే ప్రభుత్వం పోలీసు వ్యవస్థ క్లబ్బులు, పబ్బులు, ఈవెంట్లను నిర్వహించే బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వహణ పైన నిబంధనలు విధించినట్లు తెలుస్తున్నది .అయితే మొక్కుబడి నిబంధనలతో ప్రయోజనం లేకపోగా పరోక్షంగా పెట్టుబడిదారులకు, కార్యక్రమ నిర్వాహకులకు, మద్య దళారులకు ఉపయోగపడే ఏ రకమైన చర్యలు కూడా ప్రజలకు ఉపయోగపడకపోగా ప్రభుత్వ ప్రతిష్ట దిగజారే అవకాశం ఉంటుంది. కనుక అధికారులు పోలీసులు విధించిన నిబంధనలను ప్రభుత్వ ప్రతినిధులు గమనిస్తే మంచిది. ముఖ్యంగా యువతను ఆకట్టుకునే కోణంలో సామాజిక మాధ్యమాలలో ప్రకటనలు గుప్పించడంతోపాటు గ్రేటర్ పరిధిలోని కొన్ని రిసార్ట్స్ ఫామ్ అవుజులు పబ్బుల్లో డ్రగ్స్ పార్టీలు ఏర్పాటు చేసి పోలీసులకు చిక్కి న సందర్భాలున్నట్లు అధికార యంత్రాంగం తెలియచే స్తున్నది.ముఖ్యంగా మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు,ఇతరత్రా అశ్లీల అర్థనగ్న శృంగార ప్రదర్శన కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు ముమ్మరం చేసినట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలుస్తున్న ప్పటికీ విధించినటువంటి నిబంధనలు గనుక పరిశీలించినప్పుడు అవి ఏరకంగానూ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోవచ్చు అని తెలుస్తుంది.

ఈ కార్యక్రమాలు నిర్వహించే హొటల్లు, క్లబ్బులు, బార్ అండ్ రెస్టారెంట్లు ,పబ్బులు 31వ డిసెంబర్ నాడు రాత్రి ఒంటిగంట వరకు మాత్రమే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి అని నిబంధన ఉంది. ప్రభుత్వం విధించిన నిబంధనే ఒంటిగంట వరకు ఉంటే నిర్వాహకులు మరింత పెంచుకోవచ్చు, పాల్గొనే యువత మరింత ఉత్సాహంతో కార్యక్రమాలను గనుక కొనసాగిస్తే సుమారు తెల్లవారే వరకు ఇవే కార్యక్రమాలు కొనసాగవచ్చు . తత్ పరిణామంగా అనేక సంఘటనలు చోటు చేసుకునే ప్రమాదముంది. తెల్లవారి పత్రికల్లో కొత్త సంవత్సర సందర్భంగా మద్యం విక్రయాల భారీ జోరు అని ప్రకటనలు రావడానికి మాత్రమేనా? ఈ నిబంధనలు అని ప్రజలు ప్రశ్నించక ముందే నిర్వాహకులు, పోలీసు యంత్రాంగం పెద్ద మొత్తంలో పరిమితి విధించడం ద్వారా పెడదారి పట్టకుండా చూస్తే మంచిది . ఇక -రెండవ నిబంధన 10 రోజులకు ముందే నగర పోలీసులు ఇతర శాఖల అనుమతులు తీసుకోవాలని షరతు విధించినారు. ఈ నిబంధనలు కేవలం నగరానికి మాత్రమే వర్తిస్తే రెండవ శ్రేణి మూడవ శ్రేణి పట్టణాలు ఇతర ప్రాంతాల సంగతి ఏమిటి అనే విషయాన్ని కూడా ప్రభుత్వం ప్రకటిస్తే మంచిది. ౧-ఉత్సవాల నిర్వహణ ప్రదేశాలలో సీసీ కెమెరాలు , సరిపడినంత భద్రతా సిబ్బంది ,ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు ఉండాలని నిబంధన ఉంది. ఇన్ని ఏర్పాట్ల తోని ఈ ఉత్సవాలను నిర్వహించడం అవసరమా? అని ఒక్కసారి ప్రశ్నించుకుంటే మంచిది. ౧ సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అసభ్య అశ్లీల శృంగార నృత్యాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు అని మరొక నిబంధన తెలియజేస్తుంటే గత పది సంవత్సరాలుగా తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఇలాంటి కార్యక్రమాలు ప్రతిరోజు కొనసాగుతూ ఉంటే ఏనాడు కూడా అదుపు చేసిన దాఖలా లేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డ్రగ్స్ ఇతర మాఫియాల మీద ఉక్కు పాదం మోపడానికి సిద్ధపడిన వేళ కూడా కొత్త సంవత్సర సందర్భంగా నిబంధనలను మరింత కఠినతరం చేస్తే తప్పేమిటి? అని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. -,టపాసులు, బాణసంచా, పేలుడు పదార్థాలను ప్రయోగించకూడదని నిబంధన ఉన్నప్పటికి గ్రామాల నుండి పట్టణాల వరకు అన్ని ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా ఇలాంటి కార్యక్రమాలు గతంలో కొనసాగినవి. ఈ నిబంధనలను అమలు చేసే యంత్రాంగం మరింత దృష్టి సారిస్తేనే ప్రశాంతంగా అందరికీ ఆమోదయోగ్యమైన నూతన సంవత్సర ఆరంభాన్ని తిలకించడానికి అవకాశం ఉంటుంది.

**సామూహికమైనా వ్యక్తిగతానికి పరిమితం చేసుకుంటే మంచిది**

మానవుడు సంఘజీవి కనుక ప్రతి సందర్భాన్ని ఉమ్మడిగా స్నేహితులతో పరిచయం ఉన్న వాళ్లతో పంచుకుంటే తప్పులేదు. కానీ నూతన సంవత్సర ప్రారంభం పేరుతో కొనసాగే అసాంఘిక కార్యక్రమాలలో మద్యం మత్తు పదార్థాల కారణంగా తప్పుదారి పట్టే ప్రమాదముంది. దాని పరిణామాలు గతంలో మనమందరం చూసినదే. స్నేహితులతో కుటుంబ సభ్యులతో కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది అదే సందర్భంలో ప్రభుత్వం కూడా ఇలాంటి నిర్వహణ సంస్థలను పూర్తిగా అణచివేసినప్పుడు మాత్రమే ఎలాంటి గందరగోళం ప్రమాదాలు ఇబ్బందులు లేకుండా ఈ తంతు కొనసాగే అవకాశం ఉంటుంది. ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా బార్లు రెస్టారెంట్లను అనుమతించి, మద్యం త్రాగడాన్ని ప్రోత్సహించి, అందులో నుండి బయటికి రాగానే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుతో అరెస్టు చేయడం జరిమానాలు విధించడం ద్వంద ప్రమాణాలకు నిదర్శనం కాదా? ప్రస్తుతం విధించిన నిబంధన ప్రకారం వాహనాలు నడిపేటప్పుడు రక్తంలో మద్యం నిర్ణీత మోతాదు గనుక మించినట్లయితే కేసు నమోదు చేస్తారని తెలియజేయడంలో ఔచిత్యం ఏమున్నదో అర్థం కాదు. అందుకు 10,000 జరిమానా ఆరు నెలల జైలు శిక్ష విధించవచ్చునని చట్టం చెబుతుంటే ఈ నిబంధనలను ప్రతి ఈవెంట్ నిర్వాహకుడు ప్రధాన ద్వారం వద్ద ప్రదర్శించాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశించినట్లుగా తెలుస్తున్నది .అక్కడ జరిగే కార్యక్రమాలన్నీ కూడా చట్టానికి ,న్యాయానికి, మానవ ప్రవర్తనకు భిన్నమైన రీతిలో ఉంటే వాటిని పరోక్షంగా ప్రత్యక్షంగా ప్రభుత్వము పోలీసులు అనుమతించి నిబంధనల పేరుతో కట్టడి చేసినట్లు ప్రకటించడంతో నేరాలను అరికట్టడానికి ఆస్కారం లేకపోగా మద్యాన్ని మత్తును అశ్లీల ప్రదర్శనలను నిర్వహించడానికి పరోక్షంగా ప్రోత్సహించిన ప్రభుత్వంగా ముద్ర పడే ప్రమాదం ఉంటుంది జాగ్రత్త! గతంలో కొనసాగినవాటిని కొనసాగనివ్వకూడదని మద్యం మత్తు లేనటువంటి కొత్త సమాజాన్ని ఆవిష్కరించాలని ఇటీవల జిల్లా కలెక్టర్లు ఎస్పీల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటన చేయడం అందరం గమనించి ఉన్నాం . అలాంటప్పుడు ఆ ప్రకటనకు అనుగుణంగానే నిర్వహణ ఉండాలి కానీ తాత్కాలికంగా నూతన సంవత్సర వేడుకలకు నిబంధనల పేరుతో అనుమతించి సామాజిక అశాంతికి కారణం కాకూడదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

ఈ పెడ ధోరణి గ్రామం స్థాయి నుండి హైదరాబాద్ నగరం వరకు అన్ని రాష్ట్రాల్లోనూ దేశ రాజధాని ఢిల్లీ వరకు ఎగబాకుతున్నటువంటి సందర్భంలో అన్ని రాష్ట్రాలతో కేంద్రం ఉమ్మడిగా చర్చించాలి. మద్యాన్ని, మత్తును, ధూమపానాన్ని, ఇతర పబ్బులు క్లబ్బులలో జరిగే అసాంఘిక కార్యకలాపాలను ఉక్కు పాదం మోపి అణచివేయాలి.

ప్రజలు ప్రశాంతమైన, ఆనందదాయకమైన, ఆరోగ్యమైన, సంతృప్తికరమైన , పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పొందే హక్కును కోరుకున్నారు. కానీ మూర□త్వంతో ప్రభుత్వమే, అధికారులే ప్రజలకు అలవాటు చేసే దుష్ట సంప్రదాయానికి ఇకనైనా చరమగీతం పాడితే మంచిది .అందులో కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వేల కఠిన నిర్ణయాలతో పాటు అమలు చేసే సందర్భంలో తొలిసారిగా వచ్చిన అవకాశం కొత్త సంవత్సర వేడుకలపై ఉక్కు పాదం మోపడం ద్వారా తన నిబద్ధతను, చిత్తశుద్ధిని, నిజాయితీని, సమర్థతను, ప్రతిభను చాటుకోవాల్సిన అవసరం ఉంది.



వడ్డేపల్లి మల్లేశం
9014206412

# కన్నడనాట భాషా ఉద్యమం

**వాణిజ్య సముదాయాల బోర్డుల రగడ**

**కన్నడంలోనే ఉండాలంటూ ఆందోళన**

**పలుచోట్ల బోర్డుల ధ్వంసం**

బెంగళూరు,డిసెంబర్27

(మరో ఉదయం):

తమిళనాడులోనే కాదు...అప్పుడప్పుడు కర్ణాటకలోనూ భాషాభిమానం అగ్గి రాజేస్తూ ఉంటుంది. హిందీ,ఇంగ్లీష్ భాషలపై అసహనం ఇక్కడా కనిపిస్తూనే ఉంటుంది. కన్నడ అంటే వాళ్లకు అంత ప్రేమ. ఈ ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన భాష మాదే అని చెప్పుకుంటారు కన్నడిగులు. ఇక అక్కడి రచయితలైతే 'మా భాషా రచనలకు 8 జ్ఞానపీఠ్ అవార్డులు వచ్చాయి' అని గర్వంగా చెబుతారు. ఈ భాషాభిమానం వాళ్ల సంస్కృతిలో భాగమే. కానీ అప్పుడప్పుడూ ఇది కాస్త హద్దులు దాటుతూ ఉంటుంది. ఇప్పుడదే జరుగుతోంది. ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయమే అందుకు కారణం. ఈ ఏడాది అక్టోబర్‌లో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు కన్నడవాదం అనే తేనెతుట్టను మరోసారి కదిపాయి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ కన్నడ భాషను నేర్చుకోవాలని, అందరూ కన్నడిగులే అవ్వాలని తేల్చి చెప్పారు. అంతకు ముందే కీలక ఉత్తర్వులు జారీ చేశారు. బెంగళూరు సిటీలో బిజినెస్ చేస్తున్న వాళ్లంతా నేమ్ బోర్డులపై కచ్చితంగా కన్నడ భాషలో రాయాలని, అందుకు కొంత ఖాళీ ఉంచాలని తేల్చి చెప్పింది ప్రభుత్వం. బెంగళూరు మున్సిపాలిటీ అధికారులు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆర్డర్ పాస్ చేసింది. బిజినెస్‌లకు సంబంధించిన నేమ్ బోర్డులలో 60శాతం మేర కన్నడనే కనిపించాలనేది ఈ ఉత్తర్వులలో సారాంశం. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా సిటీ అంతటా ఇది అమలవ్వాలని రూల్ పెట్టారు. కన్నడవాదులంతా ఈ నిబంధన పెట్టినందుకు ప్రభుత్వాన్ని పొగిడారు. కానీ...రూల్ పెట్టినంత వరకూ బాగానే ఉంది. అమలు చేయడంలోనే చాలా ఆలస్యం జరుగుతోంది. ఇప్పటికీ చాలా బోర్డులపై ఇంగ్లీష్ కనిపిస్తోంది. ఇది చూసి అసహనానికి గురైన కన్నడ సంఘాలు క్రమంగా ఆందోళనలు ఉధృతం చేశాయి. 'ఇచ్చిన ఉత్తర్వుల మాటేంటి' అంటూ నిలదీస్తున్నాయి. ముఖ్యంగా ప్రత్యేకంగా ఓ ప్రచారాన్నే మొదలు పెట్టింది. భారీ వాహనాల్లో బెంగళూరు రోడ్లపై తిరుగుతూ కన్నడకు అనుకూలంగా నినాదాలు చేస్తున్నారు. కన్నడ నేలపై ఉంటూ..ఇక్కడే ఉపాధి పొందుతున్నప్పుడు కన్నడ భాషను గౌరవించడానికి వచ్చిన ఇబ్బందేంటని ప్రశ్నిస్తున్నారు. నేమ్ బోర్డులను కన్నడ భాషలోనే పెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారమే కాస్త అదుపు తప్పి ఆందోళనలకు కారణమైంది. బెంగళూరులోని అన్ని షాప్‌ల వద్దకు వెళ్తున్న కన్నడ రక్షణ వేదికే సంఘ సభ్యులు ఇంగ్లీష్ పేర్లున్న బోర్డులను ధ్వంసం చేస్తున్నారు. వాటి స్థానంలో కన్నడ బోర్డులను పెట్టుకోవాలని ఓనర్స్‌కి వార్నింగ్ ఇస్తున్నారు. వాళ్లను అడ్డుకోడానికి పెద్ద ఎత్తున పోలీసులు మొహరించారు. అసలు ఇది ఇంత పెద్ద వివాదం అవుతుందని ఎవరూ ఊహించకపోవచ్చు. ఉన్నట్టుండి కన్నడ మద్దతుదారులు రోడ్లపైకి వచ్చి ఇలా నిరసనలు వ్యక్తం చేయడం వెనక వేరే ఇంకేమైనా ఉద్దేశాలున్నాయా అన్న అనుమానాలకూ తావిస్తున్నాయి. కెంపెగౌడ ఎయిర్‌పోర్ట్ వద్ద పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు కన్నడ మద్దతుదారులు. బోర్డులపై కన్నడ కనిపించకపోతే లీగల్‌గా చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని మున్సిపల్ అధికారులు ఇప్పటికే తేల్చి చెప్పారు. లైసెన్స్‌లు రద్దు చేసేందుకైనా వెనకాడమని స్పష్టం చేశారు. అయినా బోర్డులు ఎందుకు మార్చడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు కన్నడ వాదులు.2017లో ఇదే కన్నడ రక్షణ వేదికే గ్రూప్ బెంగళూరులోని మెట్రో స్టేషన్‌లలో హిందీ కనిపించిన చోట నలుపు రంగు పూసి నిరసన వ్యక్తం చేశారు. కన్నడ, ఇంగ్లీష్ తప్ప మరే భాష స్టేషన్‌లలో కనిపించకూడదంటూ ఆందోళన చేశారు. ఈ నిరసనలకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా మద్దతునిచ్చారు. ఇకపై కొత్తగా నిర్మించే మెట్రో స్టేషన్లలో హిందీ భాషకనిపించదని హామీ ఇచ్చారు. గతంలోనూ సిద్దరామయ్య కన్నడ వాదాన్ని గట్టిగానే వినిపించారు. ఇప్పుడు దీనికి మద్దతుగా కర్ణాటక రక్షణ వేదిక రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు చేపట్టింది. ఇందులో భాగంగా బెంగళూరులో నిర్వహించిన ర్యాలీలు ఉద్రిక్తతకు దారితీశాయి. వివిధ వాణిజ్య సంస్థలు కన్నడ భాషలో బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలంటూ కర్ణాటక రక్షణ వేదిక చేసిన విజ్ఞప్తి నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కన్నడ భాషకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. వాణిజ్య సంస్థలు, దుకాణాల నామఫలకాల్లో 60శాతం కన్నడ అక్షరాలే ఉండాలని ఆదేశించింది. అయితే ఈ నిబంధన ఫిబ్రవరి చివర నుంచి అమల్లోకి రానున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెల్లడించారు. వ్యాపారులంతా వీటిని తప్పనిసరి గా అమలు చేయాలన్నారు. కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు పలు ప్రాంతాల్లో రెచ్చిపోయిన ఆందోళనకారులు.. హోటళ్లు, దుకాణాలపై ఆంగ్లంలో ఉన్న నామఫలకాలను తొలగించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కన్నడలో నామఫలకాలకు సంబంధించి బెంగళూరు నగరపాలక సంస్థ ఇచ్చిన ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండు చేస్తూ కర్ణాటక రక్షణ వేదిక కార్యకర్తలు బెంగళూరులో ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో నగరంలోని పలు దుకాణాల నామఫలకాలు తొలగించేందుకు యత్నించారు. హోటళ్లు, పలు దుకాణాల బయట ఆంగ్లంలో ఉన్న బోర్డులను ధ్వంసం చేశారు. మరికొన్ని షాపుల పేర్లపై నల్లరంగు చల్లారు. ఆందోళనకారుల చర్యలను అడ్డుకున్న పోలీసులు.. వారిని కస్టడీలోకి తీసుకున్నారు. ఈ వివాదంపై బృహత్ బెంగళూరు మహానగర సంస్థ చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్ స్పందించారు. ఈ ఆదేశాలు ఫిబ్రవరి 28 నుంచి అమల్లోకి వస్తాయని, వాటిని పాటించకుంటే సంస్థలపై చర్యలు ఉంటాయన్నారు.


# LOST & FOUND

I have lost my Passport, bearing no. "T6097962" belonging to 'Ponaganti Naveen' lost around Beeramguda, Hyderabad on 16/12/2023. If found/seen kindly contact Ponaganti Naveen, Ph: 9392370902.


మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ హామీలపై అనుమానాలు

28 నుంచి ప్రారంభం కానుంది.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు, మూడు అంశాల పట్ల గ్రామాల్లో ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.. ఈ అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నానన్నారు. రాష్ట్రంలో 44 లక్షల మంది పెన్షన్ దారులు వున్నారని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారికి నెలకు ఇస్తామన్న రూ. 4000 నేరుగా ఇవ్వొచ్చు అని సూచించారు. ప్రతి నెలా పెన్షన్ తీసుకునే వారిని కొత్తగా అర్జీ పెట్టుకోండి అనడం సరైంది కాదన్నారు. రైతుల అకౌంట్‌లో రైతు బంధు ఇప్పటి వరకూ జమ చెయ్యలేదని తెలిపారు. ఎప్పుడు తమ పెట్టుబడి సాయం అందుతుందా అని రైతులు ఎదురుచూస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. రైతులకు ఇస్తామన్న రైతు బంధు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే ఈరోజు కాంగ్రెస్ తన ప్రజాపాలనకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసింది. ఇందులో ముఖ్యమంత్రితో పాటూ పలు శాఖల మంత్రులు పాల్గొన్నారు. దీనిపై కూడా కవిత స్పందించారు. ఈరోజు రిలీజ్ చేసిన అప్లికేషన్‌లో నిరుద్యోగ భృతికి దరఖాస్తు చేసుకోండి అని ఎక్కడ లేదు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామని చేసిన హామీ మేరకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు.

WED - M U_SAT - M U.qxd 27-12-2023 11:52 PM Page 3



మొదటి పేజీ తరువాయి

# ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ నియామకాలు చేపడతాం

గడీల మధ్య ప్రజలకు దూరంగా జరిగిన పాలనను గ్రామాలకు తీసుకువస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కాలేదని ఓ మహిళ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసినట్లు తెలిసింది. బాధిత మహిళకు ఆయన లక్ష సాయం అందించారు. కేటీఆర్ దోచుకున్న లక్షకోట్ల రూపాయల్లో బాధితురాలికి లక్ష ఇచ్చారు. దోచుకున్న సొమ్ము మొత్తం ప్రజలకు చేరేలా చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 22 కొత్త కార్లు కొని దాచి పెట్టారని అన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే వాటిని వాడుదామనుకున్నారని చెప్పారు. కెసిఆర్ సంపద సృష్టి ఈ విధంగా ఉందన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టు వెనక్కి పోతే కేంద్రాన్ని నిలదీయలేని వారు ఇవాళ విమర్శలు చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అన్నారు. అలాగే తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ లేకుండా పరీక్షల పక్రియ జరగదు. టీఎస్‌పీఎస్సీ సభ్యులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. గవర్నర్ నిర్ణయం తీసుకున్నాక కొత్త బోర్డును ఏర్పాటు చేసి ఛైర్మన్, సభ్యులను నియమిస్తాం. అనంతరం ఉద్యోగ నియామకాలు చేపడతాం. గ్రూప్- 2 పరీక్షలపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మేడిగడ్డకు సంబంధించి న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ తర్వాత ఎల్ అండ్ టీ, అధికారుల పాత్ర ఏమిటనేది తేలుతుంది. గత ప్రభుత్వ అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. 6.71లక్షల కోట్ల అప్పులు చేసి నిండా ముంచారు. పరిస్థితుల నుంచి తేరుకుని ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నాం. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబడతాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైంది. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల పరిస్థితిని ముందే ఊహించాం. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటాం. నిధులు దుర్వినియోగం కాకుండా చూస్తే పథకాలకు ఉపయోగపడుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత చూస్తే.. ఖాళీ బిందలే ఉన్నాయి.. కేసీఆర్ అండ్ ఫ్యామిలీ మొత్తం ఊడ్చుకుని వెళ్లిందంటూ స్పష్టం చేశారు. మేం లంకె బిందెలు అని వస్తే.. ఖాళీ బిందెలు కనిపిస్తున్నాయని.. ఇప్పుడు అంతా సెట్ రైట్ చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు బంధు పథకం డబ్బులు జమ అవుతాయని స్పష్టం చేశారు. గతంలో నాలుగు నెలలపాటు వేస్తూ వచ్చారని.. గత ఏడాది డిసెంబర్ 28వ తేదీన మొదలుపెట్టారని.. ఇప్పుడు డిసెంబర్ 20వ తేదీ నుంచి నిధుల జమ చేస్తూ వస్తున్నట్లు వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం.. అన్ని ఖాతాలను ఖాళీ చేసి వెళ్లాడని.. ఖాజానా ఖాళీ చేసి వెళ్లాడని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. గత పదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో లేదని, ప్రజావాణిలో వచ్చిన 24 వేల ఫిర్యాదులే అందుకు ఉదాహరణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు మోయలేని భారాన్ని గత పదేళ్లలో మోసారని అన్నారు. ఒకప్పుడు ప్రజలకు సమస్యలు ఉంటే ప్రభుత్వం దగ్గరకు వస్తే గడీలు అడ్డుగోడలుగా ఉండేవని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తోందన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు తమ మీద మరింత విశ్వాసం కలుగుతుందన్నారు. గతంలో గడీల మధ్య పాలనా నడిచిందని.. ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల కోసం వారి వద్దకు వెళ్తుందన్నారు. ఒకప్పుడు సచివాలయం అంటే ఏదో తెలియదని, సచివాలయం లోపల మీడియా సమావేశం ఉంటుందని ఎవరైనా ఊహించారా అని అడిగారు. ఇక మీదట సెక్రటేరియెట్‌లో మీడియా సెంటర్ ఉంటుందన్నారు. మంత్రులు, అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. గతంలో ఎల్ అండ్ టి కట్టిన భవనాలు ఇక్కడ ఉండేవని, ఈ భవనాలను ఏ ఆస్పత్రికో ఉపయోగించి, మరోచోట సచివాలయం కట్టివుంటే నిధులు ఆదా అయ్యేవని అన్నారు. ఇలా ఎందుకు కట్టారో తెలియంది కాదన్నారు. కేటీఆర్ తన లక్ష కోట్ల దోపిడీలో లక్ష రూపాయలు సహాయం చేసేలా చేశామన్నారు. త్వరలో కూడా మరిన్నీ కూడా కక్కించే పరిస్థితి తీసుకువస్తామన్నారు. అసెంబ్లీ బావ బామర్దులు ఆరాటమే కనిపించిదని.. మేం అసెంబ్లీలో వాస్తవాలు చెప్పామన్నారు. ప్రజావాణి వందకు వంద శాతం పూర్తి అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సైనిక్ స్కూల్ ఎందుకు ఆగిందో బీఆర్ఎస్ వాళ్లే చెప్పాలన్నారు. కేసీఆర్ 22 ల్యాండ్ క్రూజర్లు కొని విజయవాడలో దాచిపెట్టారని ఆరోపించారు. మూడోసారి సీఎం అయ్యాక వాటిని వాడాలని అనుకున్నారని తెలిపారు. ఒక్కో ల్యాండ్ క్రూజర్ ధర రూ. 3 కోట్లు ఉంటుందన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఖచ్చితంగా భర్తీ చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి.. రాష్టాన్ని అప్పులపాల్జేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పదే పదే చెబుతోంది. అయితే.. తాము అప్పుల కంటే ఆస్తులను సృష్టించి.. రాష్ట్రానికి అందించామని బీఆర్ఎస్ చెబుతోంది. ఈ రెండు పార్టీల మధ్య మరో కొత్త విషయం ప్రజలకు తెలిసింది. బీఆర్ఎస్ వాళ్లు ఆస్తులు కాదు.. అప్పులు చేసి వెళ్లారంటూ తనదైన స్టైల్లో చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాన్వాయ్ కోసం నేను కొత్త బండ్లు కొనను.. ఖర్చు పెట్టను అని ముందుగానే అధికారులకు చెప్పాను. పాతబండ్లనే రిపేర్ చేసి, అడ్జెస్ట్ చేసి ఇవ్వండి అని అధికారులకు చెప్పాను. అయితే.. నేను సీఎం అయిన10 రోజుల తర్వాత ఒక విషయం తెలిసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 22 కొత్త ల్యాండ్ క్రూజర్లు కొని దాచి పెట్టింది. ఈ విషయాన్ని ఓ అధికారి వచ్చి నాతో చెప్పాడు. కొత్త 22 ల్యాండ్ క్రూజర్లను విజయవాడలో దాచి పెట్టాం. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయగానే మళ్లీ తీసుకొద్దామని అనుకున్నామని చెప్పాడని తెలిపారు. అసలు ఇన్ని వందల వాహనాలు ఉన్నప్పుడు కొత్తవి అవసరమా..? అని ప్రశ్నించారు. ఒక బండికి దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని, బు÷-లలెట్ ప్రూఫ్ చేయిస్తే.. ఇంకొంచెం ఎక్కువ ఖర్చు అవుతుందన్నారు. ఇలాంటివి కేసీఆర్ సృష్టించిన సంపద అని చెప్పారు. 22 కొత్త ల్యాండ్ క్రూజర్ల వాహనాలు ప్రభుత్వ ఆస్తి.. తప్పనిసరిగా వాటిని తీసుకుంటామని స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# రాహుల్ రెండో విడత యాత్ర



పార్లమెంట్ ఎన్నికలు దూసుకు వస్తున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి యాత్ర చేపట్టనున్నారు. 'భారత్ న్యాయ' పేరిట ఈసారి యాత్ర నిర్వహించ నున్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నుంచి ప్రారంభించి పశ్చిమ తీరం వరకూ యాత్ర చేపట్టనున్నారు. జనవరి 14న యాత్ర ప్రారంభం కానుంది. మార్చి 20న ముంబైలో రాహుల్ యాత్ర ముగియనుంది. 14 రాష్ట్రాల్లో 85 జిల్లాల మీదుగా ఈ యాత్ర జరగనుంది. ఈ మేకు కాంగ్రెస్ షెడ్యూల్‌ను ఖారరు చేసింది. ఈసారి యాత్రను హైబ్రిడ్ మోడ్‌లో రాహుల్ గాంధీ నిర్వహించనున్నారు. బస్ ద్వారా, అక్కడక్కడా కాలినడకన రాహుల్ భారత్ న్యాయయాత్ర సాగనుంది. ఇది రాజకీయ యాత్ర కాదని.. రాజకీయ ప్రయోజనాలు ఆశించడం లేదని పార్టీ ప్రతినిధి కేసీ వేణుగోపాల్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ రెండో దశ జోడో యాత్ర ప్రారంభించనున్నారు. ఈ సారి ఈ యాత్రకు 'భారత్ న్యాయ్ యాత్ర' అనే పేరు పెట్టారు. మణిపూర్ నుంచి ముంబయి వరకూ రాహుల్ పాదయాత్ర చేయనున్నారు. మొత్తం 14 రాష్ట్రాల్లోఈ యాత్ర కొనసాగనుంది. మార్చి 20న యాత్ర ముగియనుంది. 6,200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. మేరకు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ అధికారిక ప్రకటన చేశారు. 'భారత్ జోడో యాత్రలో ఎదురైన అనుభవాల తో రెండోసారి రాహుల్ గాంధీ పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఈ సారి యువత, మహిళలతో పాటు అన్ని వర్గాలతోనూ ఆయన మాట్లాడతారు. మొత్తం 6,200 కిలోమీటర్ల మేర ఈ యాత్ర కొనసాగనుంది. మణిపూర్, నాగాలాండ్, అసోం, మేఘాలయా, పశ్చిమ బెంగాల్, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా యాత్ర సాగుతుంది. చివరకు మహారాష్ట్రలో ముగుస్తుంది. ఈ సారి కాలినడకనే కాకుండా బస్‌లో యాత్ర కొనసాగుతుంది. తేడాది సెప్టెంబర్ 7వ తేదీన ఫస్ట్ ఫేజ్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి మొదలైంది. దాదాపు 12 రాష్ట్రాల మీదుగా 4 వేల కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర కశ్మీర్‌లో ముగిసింది. దాదాపు 136 రోజుల పాటు రాహుల్ గాంధీ ఈ యాత్ర చేశారు. అయితే...ఫస్ట్ ఫేజ్‌లో పూర్తిగా పాదయాత్ర చేశారు రాహుల్ గాంధీ. ఈ సారి మాత్రం హైబ్రిడ్ మోడ్‌లో సాగనుంది. అంటే...కొంత దూరం వరకూ నడక ద్వారా ఆ తరవాత వాహనాల్లో యాత్ర చేయనున్నారు.ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ డీలా పడింది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలతో కాంగ్రెస్ మరోసారి ఆత్మపరిశీలన లో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో కచ్చితంగా పుంజుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ రెండోసారి జోడో యాత్ర నిర్వహించనున్నారు.

మొదటి పేజీ తరువాయి

# వంశీ లాంటి నేతలు రాష్ట్రానికి అవసరమన్న పవన్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జనసేన పార్టీలో చేరారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులున్నాయి. అయితే తాను వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్నందున అధికారికంగా కండువా కప్పించుకోలేదు. తన అనుచరులకు జనసేన కండువాలు కప్పించారు. తన వర్గానికి చెందిన కార్పొరేటర్లతో ఆయన జనసేన పార్టలో చేరిపోయారు. వంశీ కృష్ణ ఇపై సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుండడంతో.. నిన్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు.. వంశీని కలిసి చర్చలు జరిపారు. పార్టీ మారే ఆలోచన లేదని వంశీకృష్ణ తనకు చెప్పారని ఈ సందర్భంగా వెల్లడించారు.. దీనిపై మాత్రం వంశీ కృష్ణ స్పందించలేదు. కానీ, నేడు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయానికి వైసీపీ ఎమ్మెల్సీ వంశీ కృష్ణ అనుచరులతో సహా వెళ్లి పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. వంశీతో నాకు 2009 నుంచే పరిచయం ఉందని పవన్ అన్నారు. ప్రజా రాజ్యం యువజన విభాగం యువరాజ్యం అధ్యక్షునిగా ఉన్నప్పటి నుంచి వంశీతో నాకు పరిచయం ఉందన్నారు. ఎమ్మెల్సీగా ఉండి కూడా వంశీ జనసేనలోకి వచ్చిన ఆయనని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాను.. వంశీ తన సొంతింటికి వచ్చారు.. ఆయన పార్టీలోకి వచ్చిన విధానం నాకు నచ్చింది.. వంశీ ఏ నమ్మకంతో జనసేనలోకి వచ్చారో.. ఆ నమ్మకం కొల్పోకుండా పార్టీ అండగా ఉంటుంది అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. వంశీని నేనో నియోజకవర్గం దృష్టిలో నేను చూడడం లేదు.. వంశీ వంటి నేతలు రాష్ట్రానికి అవసరం.. వంశీకి చాలా బలంగా పార్టీ అండగా ఉంటుందని పవన్ హామీ ఇచ్చారు. వంశీ కృష్ణ శ్రీనివాస్ ప్రజారాజ్యం పార్టీ నుంచే రాజకీయ ప్రవేశం చేశారు. యాదవ సామాజికవర్గంలో బలమైన స్థానం ఉన్నప్పటికీ, 2019 ఎన్నికలకు ముందు విశాఖ తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టిక్కెట్ నిరాకరించడంతో వైసీపీ పార్టీతో వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌కు విభేదాలు మొదలయ్యాయని చెబుతున్నారు. ఆ తర్వాత వైఎస్ఆర్‌సీపీ నగర అధ్యక్ష పదవిని కట్టబటెట్టింది వైసీపీ.. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 21వ వార్డు నుండి కార్పొరేటర్‌గా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే, 11వ వార్డు నుంచి కార్పొరేటర్‌గా గెలుపొందిన జి.హరి వెంకట కుమారిని మేయర్‌గా పార్టీ ఎన్నుకోవడంతో ఆయన మళ్లీ నిరుత్సాహానికి గురయ్యారు. మేయర్‌గా ఎన్నిక కాకపోవడంతో మనస్తాపానికి గురైన వంశీకృష్ణ.. నగర పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు . కొంతమంది వైసీపీ నాయకులు తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ఆ తర్వాత రంగంలోకి దిగిన వైఎస్సార్‌సీపీ అధిష్టానం.. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది.. కానీ, ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న పట్టుదలతో ఉన్న ఆయన.. ఇప్పుడు జనసేనలో చేరారు. జనసేనలో చేరే ఎవరికీ టిక్కెట్ ఆఫర్లు ఇవ్వడం లేదని.. టిక్కెట్ అంశాలపై చర్చలు జరిపినప్పుడు.. మాత్రమ మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

## జగన్ జీవితం భల్లాల దేవుడి చందం

## మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శలు

నంద్యాల,నవంబర్29(మరో ఉదయం):

సీఎం జగన్‌రెడ్డి జీవితమంతా బాహుబలిలో భల్లాలదేవ లాంటిదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక దాదాపు 401 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించిదని చెప్పారు. జిల్లాలో 80 శాతం పనులు పూర్తి చేసి పదివేల క్యూసెక్కులు నీటిని విడుదల చేసిన ఘనత చంద్రబాబుదని తెలిపారు. జగన్ ప్రభుత్వం 108 కోట్లతో రివర్స్ టెండరింగ్ వేయించి నాలుగున్నరేళ్లుగా 20 శాతం పనులు కూడా పూర్తి చేయలేదని ఎద్దేవ చేశారు. ఇంకా 30 కోట్ల పనులు మిగిలి ఉండగానే సీఎం జగన్‌రెడ్డి కొబ్బరికాయ కొడతా ప్రారంభిస్తానని అనడానికి సిగ్గుపడాలని దెప్పిపొడిశారు. గాలేరు నగరి ప్రాజెక్టులో 8 టీఎంసీ లు ఉన్నప్పటికీ ÷ూఖీఃఅ ద్వారా కంటిన్యూగా కనీసం 1000 క్యూసెక్కుల నీటిని కూడా విడుదల చేయలేకపోయారని చెప్పారు. నీటిని విడుదల చేయకపోవడంతో బనగానపల్లె నియోజకవర్గంలో ఒక లక్ష ఎకరాల పైన పంట నష్టం జరుగుతుందని బీసీ జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

## ఢిల్లీ చీఫ్ సెక్రటరీ పదవీకాలం మరో ఆరు నెలలు పొడింపునకు సుప్రీం ఆమోదం

న్యూఢిల్లీ,నవంబర్29(మరో ఉదయం):

ఢిల్లీ చీఫ్ సెక్రటరీ నరేష్ కుమార్ పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగించేందుకు సుప్రీంకోర్టు బుధవారంనాడు అనుమతించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 30వ తేదీతో నరేష్ కుమార్ పదవీకాలం ముగియాల్సి ఉంది. అయితే నిర్దేశిత రిటైర్మెంట్ గడువును మరో ఆరు నెలలు పొడిగించాలని అనుకుంటున్నట్టు సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఇందుకు అత్యున్నత న్యాయస్థానం సమ్మతి తెలిపింది. కేంద్ర నిర్ణయం రాజ్యాంగం నిర్దేశించిన అధికారాల పంపిణీని ఉల్లంఘించడం లేదని కోర్టు అభిప్రాయపడింది. ఢిల్లీ ప్రభుత్వ పరిధిలోకి రాని పోలీస్, ల్యాండ్, పబ్లిక్ ఆర్డర్ అంశాలను డీల్ చేసే చీఫ్ సెక్రటరీ పదవీ కాలం పొడిగించే అధికారం కేంద్రానికి ఉందని పేర్కొంది. ప్రిమా ఫేసియా వ్యూ (ఖసతిపజీ ÷బిజీఇతి। లతి।లి) ఆధారంగా ఆరు నెలల పొడిగింపు నిర్ణయాన్ని తాము తీసుకున్నట్టు తెలిపింది. ఇది చట్ట, రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉందా అనే విషయాన్ని ఐదుగురు సభ్యుల ధర్మాసనం పరిశీలిస్తుందని తెలిపింది. ఢిల్లీ చీఫ్ సెక్రటరీ నరేష్ కుమార్ పదవీకాలం పరిమిత కాలానికి పొడిగించాలని అనుకుంటున్నట్టు సుప్రీంకోర్టుకు కేంద్రం మంగళవారంనాడు తెలియజేసింది. కొత్త నియామకం జరిపే వరకూ ఇది తాత్కాలికమైన ఏర్పాటు (పదవీకాలం పొడిగింపు) మాత్రమేనని కేంద్రం తరఫున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు. దీనిపై త్రిసభ్య ధర్మాసనం స్పందిస్తూ, ఏ నిబంధన ప్రకారం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని సొలిసిటర్ జనరల్‌ను ప్రశ్నించింది. ఆ చట్టం ఏమిటో రేపటిలోగా తమ ముందు ఉంచాలని అదేశిస్తూ, చీఫ్ సెక్రటరీ పదవికాలాన్ని మరో 6 నెలల పాటు పొడిగించింది.

# సింగరేణిలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

## కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం

కరీంనగర్,డిసెంబర్27(మరో ఉదయం):

సింగరేణి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జక్కుండా చర్చలు తీసుకున్నారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం పరిధిలోని 11 డివిజన్లలో ఉదయం 7 గంటలకు ఎన్నికల పోలింగ్ మొదలవ్వగా.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నికలు జరిగాయి. సాయంత్రం 7 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభించారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటించనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం పరిధిలోని 11 డివిజన్లలో సింగరేణి ఎన్నికలు జరిగాయి. ఎన్నికల కోసం 84 పోలింగ్ కేంద్రాలు, 11 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో 13 కార్మిక సంఘాలు తలపపడ్డాయి. ఎన్నికల్లో 96.3శాతం పోలింగ్ నమోదైంది. భూపాలపల్లి సింగరేణిలో 94.7 శాతం పోలింగ్ నమోదు కాగా.. 5410 ఓట్లకు గాను,.. 5,123 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. భూపాలపల్లి ఏరియా సింగరేణిలో పోలింగ్ ముగిసింది. చిన్న చిన్న ఘటనలు మినహా ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. 9 పోలింగ్ సెంటర్లలో ఎన్నికలు జరిగాయి. భూపాలపల్లి డివిజన్‌లో మొత్తం 5410 మంది ఓటర్లు ఉన్నారు. కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టియూసి. సీపీఐ అనుబంధ ఏఎ÷ుజఅ సంఘాల మధ్య హోరా హోరీ పోరు జరిగింది. బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ సెంటర్ కి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సింగరేణి మినీ ఫంక్షన్ హాల్‌లో కౌంటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. కౌంటింగ్ కోసం 5 టేబుల్స్ ఏర్పాటు చేశారు. రెండు రౌండ్లలో కౌంటింగ్ పూర్తి కానుంది. సాయంత్రం 7గంటలకు ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ ప్రారంభం అయ్యింది. అర్ధరాత్రి వరకు తుది ఫలితం వెలువడనుంది.

# మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడిపై లుక్‌ఔట్ నోటీసులు

హైదరాబాద్,డిసెంబర్27(మరో ఉదయం):

బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడిపై పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు. సోహెల్ పంజాగుట్టలో రాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమయ్యాడు. అయితే ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు డ్రైవర్‌ను లొంగిపొమ్మని చెప్పాడు. తనకు బదులు డ్రైవర్ అబ్దుల్‌ను పోలీస్ స్టేషన్‌కు పంపించాడు. ప్రమాదం చేసి నేరుగా ముంబైకి వెళ్లిపోయిన సోహెల్.. అక్కడి నుంచి దుబాయ్‌కి పారిపోయాడు. ఈ క్రమంలో సోహెల్ కోసం పంజాగుట్ట పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. దుబాయ్‌లో ఉన్న సోహెల్‌ను రప్పించేందుకు పంజాగుట్ట పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు.

# ప్రజాపాలనపై సన్నాహక సమావేశం

## సమావేశానికి ఎమ్మెల్యేల హాజరు

## ప్రోటకాల్ పాటించడం లేదన్న సునీతా లక్ష్మారెడ్డి

సంగారెడ్డి,డిసెంబర్27(మరో ఉదయం):

కలెక్టరేట్ ప్రజా పాలన కార్యక్రమంపై ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ప్రజాపాలనపై సన్నాహక సమావేశంలో నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. సమావేశాలకు నాకు సమాచారం ఇవ్వడం లేదు. ఈ విషయాన్ని మంత్రి కొండా సురేఖ గమనించాలి. సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూడా అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు..ఏం అర్థం కావడం లేదు. సీఎం దృష్టికి ఈ విషయం తీసుకెళ్లాలి. రాజకీయ కక్షకి పాల్పడవద్దు...ఫ్లెక్సీల్లో మా ఫోటోలు లేవని సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.ఇదిలావుంటే ప్రజా పరిపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాల అమలులు ప్రభుత్వం చేపట్టిన లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని ఎమ్మెల్యే సునితారెడ్డి అధికారులకు సూచించారు. హత్నూర ఎంపీపీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 28నుంచి నిర్వహించే గ్రామ సభలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తులు స్వీకరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందాలని ఆమె తెలిపారు. ఇదిలా ఉండగా ప్రజా పాలన బ్యానర్‌పై ఎమ్మెల్యే సునీతారెడ్డి ఫోటో లేకపోవడంతో గుండ్ల మాచూనూర్ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, నాగులదేవులపల్లి సర్పంచ్ సుధాకర్‌లు అధికారులను నిలదీశారు. అంతే కాకుండా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులందరం సమావేశం నుంచి సమావేశాన్ని బహిష్కరిస్తామని చెప్పడంతో ఎమ్మెల్యే వారికి నచ్చ చెప్పి శాంతింపజేశారు.అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఈ నెల 28నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలలో పార్టీలకతీతంగా పారదర్శకంగా లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఎంపిక చేస్తామని చెప్పారు. ప్రజా పాలనపై నారాయణఖేడ్‌లో నియోజకవర్గంలోని అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 6 తర్వాత కూడా అర్హులు ఉంటే దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిపక్షాల నాయకులు ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా యత్నిస్తే అధికారులు భయపడాల్సిన అవసరం లేదని, పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఫారాలు రిజెక్ట్ కాకుండా చూడాలన్నారు. పథకాలను అర్హులైన వారికి అందించే విషయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. అధికారులు చట్టంపరిధిలో పని చేస్తూ, అర్హులకు పథకాలు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ మాట్లాడుతూ.. ఒక్క దరఖాస్తు రిజెక్ట్ కాకుండా అన్ని దరఖాస్తులు పూరించే విధంగా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో అన్నిశాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గ్రామసభల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయతీ ఖాతాలో రూ. 10వేలు జమ అవుతాయన్నారు.

# కాశ్మీర్‌లో భారీ ఉగ్రకుట్ర భగ్నం

## పేలుడు పదార్థానలు నిర్వీర్యం చేసిన సైన్యం

శ్రీనగర్,డిసెంబర్27(మరో ఉదయం):

జమ్ముకశ్మీర్‌లో ఒక భారీ ఉగ్రవాద కుట్రను భారత సైన్యం బుధవారం భగ్నం చేసింది. శ్రీనగర్-బారాముల్లా హైవేపై ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీని భారీ పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. ఇండియన్ ఆర్మీకి చెందిన 'చినార్ కార్ప్స్' ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని తెలియజేసింది. 'శ్రీనగర్-బారాముల్లా హైవేపై లావేపురా సమీపంలో ఐఈడీని స్వాధీనం చేసుకోవడం జరిగింది. చినార్ కార్ప్స్, జమ్ముకశ్మీర్ పోలీసులు ఒక పెద్ద ఉగ్రవాద సంఘటన జరగకుండా నిరోధించారు. ఆ ఐఈడీని లవేపురాలోనే ధ్వంసం చేశారు. కశ్మీర్‌ను ఉగ్రవాద రహితంగా మలిచేందుకు భారత సైతం నిశ్చయించుకుంది, ఆ దిశగా దూసుకెళ్తోంది' అని ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చింది.కొంతకాలం నుంచి ఉగ్రవాదులు భారత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే.. హైవేలు, రోడ్లపై ఎఇఆలను అమర్చుతున్నట్టు తెలిసింది. మెరుపుదాడులు కూడా ప్రారంభించారు. శీతాకాలం రావడంతో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఇటీవల పూంచ్‌లో ఉగ్రవాదులు భారత సైన్యంపై మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ముగ్గురు జవాన్లు అమరుల య్యారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో.. ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదుల్ని వేటాడటం మొదలుపెట్టింది. ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే శ్రీనగర్-బారాముల్లా హైవేపై ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీ గురించి తెలుసుకోగలిగారు. ఈ ఐఈడీలు భారత సైన్యానికి గ్యాస్ సిలిండర్ల రూపంలో లభ్యమయ్యాయని సమాచారం. బుధవారం ఉదయం భద్రతా దళాలు పెట్రోలింగ్ చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ సమయంలో శ్రీనగర్-బారాముల్లా హైవేపై లావేపురా వద్ద గ్యాస్ సిలిండర్ అనుమానాస్పద స్థితిలో పడి ఉండటాన్ని చూశారని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే ట్రాఫిక్ మార్గాన్ని మార్చడం జరిగిందని అన్నారు. అనంతరం బాంబు నిర్వీర్య విభాగానికి సమాచారం అందించగా, వారు ఘటనా స్థలానికి చేరుకున్నారన్నారు. బాంబు స్క్వాడ్ ఆ ఐఈడీని నిర్వీర్యం చేసి, ఒక పెద్ద ప్రమాదాన్ని నిరోధించిందని అధికారులు వెల్లడించారు. ఐఈడీని నిర్వీర్యం చేసిన అనంతరం పరిస్థితుల్ని సమీక్షించి.. రోడ్డుపై రాకపోకల్ని పునరుద్ధరించడం జరిగిందని అధికారులు చెప్పారు. కాగా.. నవంబర్‌లో కూడా ఇలాంటి భారీ ఉగ్రకుట్రనే భారత సైతం భగ్నం చేసింది. జమ్మూలోని నర్వాల్-సిద్రా హైవేపై టిఫిన్ బాక్స్‌లో అమర్చిన 2 కిలోల బరువున్న టైమర్ ఆధారిత ఐఈడీని జమ్ముకశ్మీర్ పోలీసులు కనుగొన్నారు. సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో పోలీసు పోస్టు సమీపంలోని రోడ్డుపై అనుమానాస్పద వస్తువు పడి ఉండటంపై అధికారులకు సమాచారం అందింది. అప్పుడు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో పాటు పోలీసు బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకుని, బాంబును అక్కడి నుంచి తొలగించారు.

WED - M U_SAT - M U.qxd 27-12-2023 11:52 PM Page 4







# 12నే గుంటూరు కారం రిలీజ్

## కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చిన యూనిట్

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషనలో అతడు, ఖలేజా చిత్రాల తర్వాత ముచ్చటగా తెరకెక్కుతున్న మూడవ చిత్రం గుంటూరుకారం. సినిమా మొదలైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా పోస్టర్స్ విడుదల చేసి సినిమాపై అంచనాలను మరింతగా పెంచేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంట్‌టైనర్‌గా వస్తున్నఈ సినిమాను త్రివిక్రమ్ సొంత బ్యానర్ హారిక హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, హైపర్ ఆది, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నాడు.

ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన రెండో పాట ఏం బాగోలేదంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోవడంతో ఈ పాటకు లిరిక్స్ అందించిన రామజోగయ్య శాస్త్రి వంటి వారు సామాజిక మాధ్యమం ఎక్స్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. అదేవిధంగా ఈ విషయంలో నిర్మాత చేసిన ఓ ట్వీట్ తీవ్ర వివాదానికి దారి తీయగా అఖరుకు మహేశ్‌బాబు ఎంట్రీ అయి యూనిట్‌పై ఆసహనం వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ వార్తలన్నింటికీ పుల్‌స్టాప్ పెడుతూ చిత్ర యూనిట్ రెండు రోజుల క్రితం శ్రీలీలతో కలిసి మహేశ్ మాస్ డ్యాన్స్ పాటకు సంబంధించిన ఫొటో విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి వరకు సినిమాపై వస్తున్న నెగిటివిటీని తగ్గించింది. తాజాగా బుధవారం ఉదయం గుంటూరు కారం సినిమా నుంచి మహేశ్‌బాబు స్టైలిష్ లుక్స్ పోస్టర్స్‌ని విడుదల చేసి జనవరి 12న వస్తున్నాం అంటూ ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్స్‌తో సినిమాపై హైప్ పెంచుతూనే అభిమానుల్లో క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. అంతేగాక ఈ లుక్స్ విడుదల చేయడం ద్వారా సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టినట్టు తెలుస్తుంది.



# ఎస్..ఉగ్రం కథనే సలార్‌గా మలిచా

## దర్శకుడు ప్రశాంత్ నీల్ వెల్లడి

సలార్ కథ విషయంలో క్లారిటీ ఇచ్చారు దర్శకుడు ప్రశాంత్ నీల్. చాలా రోజులుగా ఆడియన్స్‌ను కన్ఫ్యూజ్ చేస్తున్న విషయంపై కుండబద్దలు కొట్టేశారు. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు.,÷నైల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఎస్... ఉగ్రం కథ, సలార్ కథ ఒకటే అంటూ అసలు విషయం బయట పెట్టారు ప్రశాంత్ నీల్. కానీ మేకింగ్, టేకింగ్, టెక్నికల్ వాల్యూస్ ఇలా

ప్రతీ దాంట్లో ఉగ్రంకు సలార్‌కు చాలా డిఫరెన్స్ ఉంటుందని చెప్పారు. జస్ట్ ఆ కథలో సోల్ మాత్రమే తీసుకొని ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల స్థాయికి తగ్గట్టుగా కొత్త ట్రీట్మెంట్‌తో సలార్‌ను రూపొందిం చానని చెప్పారు. ఎన్నో కథలు సిద్ధంగా ఉన్న సలార్‌కు ఉగ్రం కథనే ఎంచుకోవాడానికి రీజన్ ఏంటో కూడా చెప్పారు ప్రశాంత్ నీల్. ఉగ్రం ఆయన తొలి సినిమా, అలాగే ఆ సినిమా విషయంలో ఎన్నో ఇబ్బందులు ఫేస్ చేశారు ప్రశాంత్ నీల్. ఆ సినిమా మేకింగ్ కోసం నాలుగేళ్లు కష్టపడ్డారు. రిలీజ్ విషయంలోనూ సమస్యలు ఎదురయ్యాయి. రిలీజ్ తరువాత సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా.. పైరసీ కారణంగా సినిమా అనుకున్న స్థాయిలో పెర్ఫామ్ చేయలేదు. అందుకే మరోసారి ఆ కథ సత్తా ఎంటో చూపించాలన్న ఉద్దేశంతో అదే పాయింట్‌తో సలార్‌ను రూపొందించానని చెప్పారు.





# బార్బీ లాల్‌గా కాజల్

ముంబై నుంచి వచ్చి తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది కాజల్ అగర్వాల్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్‌గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గదేలే అంటోంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్‌లో సంప్రదాయ చీరకట్టులో ధగ ధగ మెరుస్తున్న స్టిల్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాయి. తాజాగా ఈ కలువ కండ్ల సుందరి బార్బీ డాల్‌గా మారిపోయింది. గ్రే షార్ట్, బ్లూ టాప్‌లో హొళయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. కాజల్ అగర్వాల్ ఈజ్ బ్యాక్ అన్నట్టుగా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. 2023లో భగవంత్ కేసరి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కాజల్. ఈ భామ ప్రస్తుతం శంకర్-కమల్ హాసన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ బ్యూటీ మరోవైపు హిందీలో ఉమ, తెలుగులో సత్యభామ సినిమాల్లో నటిస్తోంది. మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఇండియన్ 2లో తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని, సత్యభామ కోసం లేట్‌నైట్ షూట్స్‌కు వెళ్తున్నానని ఇటీవలే చిట్‌చాట్‌లో చెప్పిన విషయం తెలిసిందే.

# ఈగిల్‌లో కొత్త రవితేజను చూస్తారు

రవితేజ, శ్రీలీల జంటగా నటించిన 'ధమాకా' చిత్రం విడుదలై ఏడాది పూర్తయింది. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. అలాగే తన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రవితేజ హీరోగా ఆయన నిర్మించిన 'ఈగల్' చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా రవితేజ 'ఈగల్' సినిమా గురించి మాట్లాడుతూ 'కార్తీక్‌ను ఛాయాగ్రాహకుడిగా చూశాం. ఈ సినిమాతో దర్శకుడిగా చూస్తాం. ఇందులో కొత్త రవితేజ కనిపిస్తాడు. అలాగే హీరోయిన్ కావ్యా థాపర్ కూడా. దేవ్ జాంద్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. తను గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా. విశ్వప్రసాద్‌గారితో ప్రయాణం కొనసాగుతుంది' అన్నారు రవితేజ. 'ఈ ఏడాది రెండు వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఒకటి 'ధమాకా', మరొకటి 'ఈగల్'. రెండింటిలో ఒకరే హీరో అయినా ఇద్దరు భిన్నమైన నటులతో పని చేసినట్లు అనిపించింది. 'ధమాకా' నాకు డిఫరెంట్ ఫిల్మ్. దానికి భిన్నమైన చిత్రం 'ఈగల్'. ఈ అవకాశం ఇచ్చిన రవితేజగారికి, నిర్మాతలు విశ్వప్రసాద్, వివేక్‌గార్లకు కృతజ్ఞతలు' అని చెప్పారు దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని. 'గత ఏడాదిని బ్లాక్ బస్టర్‌తో ఎండ్ చేశాం. కొత్త సంవత్సరాన్ని మరో బ్లాక్ బస్టర్‌తో మొదలుపెడతాం. 'ఈగల్' మంచి ఎంటర్‌టైనర్. రవితేజగారి బిగ్ మాస్ అవతార్‌తో చాలా అద్భుతంగా ఉంటుంది' అన్నారు విశ్వప్రసాద్.




# డెవిల్ దర్శకుడిని మార్చేశారు

## ఆవేదనతో లేఖ రాసిన నవీన్ మేడారం

బింబిసార లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ నుంచి వస్తున్న తాజా చిత్రం డెవిల్. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు మొదట నవీన్ మేడారం దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. అనూహ్యంగా అతడి పేరును తీసేసి ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్న అభిషేక్ నామా పేరు దర్శకుడిగా పోస్టర్‌లో ఉంది. ఇక విడుదలకు ఇంకా రెండు రోజులు ఉంది అనగా.. ఈ వివాదంపై తాజాగా నవీన్ మేడారం ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. డెవిల్ సినిమాకు ప్రాణం పోసేందుకు నేను మూడేళ్లకు పైగా కష్టపడ్డాను. మొదట కాన్సెప్ట్ ఆ తర్వాత స్క్రిప్ట్, కాస్ట్యూమ్స్ ఎంపిక చేసుకోవడం, లొకేషన్స్, సెట్స్ ఇలా ప్రతి అంశంలో నా ప్రమేయం ఉంది. డెవిల్ చిత్రాన్ని మొత్తం నేను 105 రోజుల పాటు వైజాగ్, కరైకుడి, హైదరాబాద్ లాంటి లొకేషన్స్ లో చిత్రీకరించాను. కేవలం చిన్న ప్యాచ్ వర్క్ మాత్రం నేను చేయలేదు. డెవిల్ పూర్తిగా నా క్రియేషన్. నాకు ఇది కేవలం ప్రాజెక్ట్ కాదు, ఇది నా బిడ్డ, ఎవరు ఏమి చెప్పినా, ఇది నవీన్ మేడారం సినిమా. ఇన్ని రోజులపాటు నేను ఓపికతో సైలెంట్ గా ఉన్నాను. నా మౌనాన్ని కొందరు చేతకాని తనంగా భావించారు. ఇప్పుడు చెబుతున్నా డెవిల్ చిత్రం తెరకెక్కించే సమయంలో నేను ఎలాంటి తప్పు చేయలేదు. అహంకారం, దురాశతో తీసుకున్న కొన్ని నిర్ణయాల ఫలితంగానే నేడు ఇలాంటి వివాదం మొదలైంది. ఇటీవల ప్రచురితమవుతోన్న కథనాల్లో చెప్పినట్లు.. సినిమా, లేదా చిత్రబృందానికి సంబంధించిన ఏ వ్యక్తిపైనా నేను చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదు. నేను తీసిన సినిమాకు దర్శకుడిగా నాకు క్రెడిట్ ఇవ్వనందుకు ఎంతో బాధపడుతున్నా. కానీ డెవిల్ చిత్రం వల్ల నాకు వచ్చిన అనుభవం, ప్రతిభ, కాన్ఫిడెన్స్ నాతోనే ఉంటాయి. కళ్యాణ్‌రామ్ సార్

'డెవిల్' కోసం ఎంతో శ్రమించారు. ఈ సినిమా కోసం నాకు అండగా నిలిచిన కళ్యాణ్‌రామ్ సార్‌కి, ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు. 'డెవిల్' బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం నాకు ఉంది, డిసెంబర్ 29, 2023న అందరూ థియేటర్లలో సినిమాను చూడాలని కోరుతున్నాను. ప్రస్తుతం నా ఫోకస్ అంతా నా కెరీర్ పైనే ఉంటుంది. నేను కొత్త సినిమాకు సంతకం చేశాను. త్వరలో వివరాలను ప్రకటిస్తాను. ధన్యవాదాలు అంటూ నవీన్ మేడారం రాసుకోచ్చాడు.



# కొరియన్ నటుడు లీ కున్ అనుమానాస్పద మృతి

ప్రముఖ దక్షిణ కొరియా నటుడు లీ సున్ కున్ 48 బుధవారం ఉదయం సియోల్ లోని ఓ పార్క్ వద్ద పార్క్ చేసి ఉన్న కారులో అనుమానాస్పద స్థితిలో మరణించి ఉండడాన్ని అక్కడి పోలీసులు గుర్తించారు. అయితే లీ సున్ మరణంపై అనుమానాలు వ్యక్తమవుతున్న క్రమంలో అతని ఇంటి వద్ద రాసి పెట్టి ఉంచిన ఓ సూసైడ్ నోట్‌ను గర్తించినట్టు తెలిసింది. 92వ ఆస్కార్ విజేతగా నిలిచిన పారాసైట్ చిత్రంలో పార్క్ డాంగ్ ఇక్ అనే ధనవంతుడి పాత్రలో నటించి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న లీ సున్ కున్ అంతకుముందే థ్రిల్లర్ హెల్ప్‌లెస్ (2012), రొమాంటిక్ కామెడీ జానర్‌లో వచ్చిన ఆల్ అబౌట్ మై వైఫ్ (2012), క్రైమ్ / బ్లాక్ కామెడీగా వచ్చిన ఎ హార్డ్ డే (2014)లో పోషించిన పాత్రలతో కొరియాలో ఓ అగ్ర నటుడిగా ఎదిగారు. 1975 లో జన్మించిన లీ సున్ కున్ చిన్నచిన్న పాత్రలను కూడా పోషిస్తూ వచ్చి హీరోగా మారి తోటి నటి జియోన్ హై జిన్‌ను 2009లో పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇదిలాఉ ండగా దక్షిణకొరియాలో డ్రగ్స్ కు సంబంధించిన కేసులను అక్కడి ప్రభుత్వం తీవ్ర నేరంగా పరిగణిస్తుంది. ఇక్కడి దేశీయులు బయట దేశాలలో ఉన్నప్పుడు డ్రగ్స్ తీసుకున్నా మళ్లీ తమ దేశానికి వచ్చాక దానిపై సమాధానం ఇచ్చుకోవాలనేంతగా కఠినంగా ఇక్కడి చట్టాలు ఉంటాయి. ఒకవేళ డ్రగ్స్ తీసుకున్నది నిజమేఅని తేలితే 5 నుంచి 14 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉంటుంది. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా హీరో లీ సున్(ఒ.. ÷ూబీని--÷ూబీని) డ్రగ్స్ తీసుకుంటున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. పలుమార్లు విచారణలకు సైతం హాజరై టెస్టులు చేయించుకున్నాడు.

అయితే గత అక్టోబర్‌లో సియోల్‌లోని ఓ బార్ ఉద్యోగితో కలిసి డ్రగ్స్ తీసుకున్నట్లు మరోమారు ఆరోపణలు రాగా ప్రస్తుతం ఈ కేసు విషయంలో విచారణ ఎదుర్కుంటున్నారు. దీంతో అదే సమయంలో తను నటిస్తున్న నో వే ఔట్ అనే టీవీ సిరీస్ నుంచి తప్పించడం ఆయన కాస్త మనోవేదనకు గురైనట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో లీ భార్య మూడు రోజుల నుంచి లీ సున్ కున్ కనబడడం లేదని,ఇంట్లో ఓ లెటర్ లభించిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఈ కేసును పరిశోధిస్తున్న సమయంలోనే ఓ పార్కు వద్ద ఆగి ఉన్న కారులో ఆయన మృతదేహాన్ని గుర్తించారు. పోలీసుల సమగ్ర విచారణ అనంతరం లీ సున్ కున్ (ఒ.. ÷ూబీని--÷ూబీని)ని హత్యా లేక ఆత్మహత్యా అనేది తెలుస్తుంది.



Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-